


మన తిరుపతికి కావాలి... మన అభినయ్
HAPPY BIRTHDAY
BHUMANA
ABHINAY REDDY
GARU
DEPUTY MAYOR
పట్టుబాల చిరంజీవి రెడ్డి
YSRCP LEADER



జన్మదిన శుభాకాంక్షలు
ప్రతి క్షణం తిరుపతి నియోజకవర్గం పేదల అభ్యున్నతికి పరితపించే యువ నాయకుడు...
తిరుపతి నియోజకవర్గ ప్రజలపై పెద్ద మనసున్న మా ఆత్మీయులు,
నాన్నగారి ఆదేశానుసారం నియోజకవర్గంలో గడప గడపకు కార్యక్రమాన్ని నిర్వహిస్తూ...
అందరి కష్టలు వింటున్న యువ నాయకులు, మా శ్రేయోభిలాషి
శ్రీ భూమన అభినయ్ రెడ్డి గారికి మనసారా జన్మదిన శుభాకాంక్షలు
దాసరి మహేంద్ర యాదవ్
DMY కన్‌స్ట్రక్షన్స్
సి.వి.శ్రీనాథ్ రెడ్డి
కాంట్రాక్టర్
బుక్కే శివనాయక్
HQ కన్‌స్ట్రక్షన్స్
సహాన్ పాలడుగు
శ్రీ లక్ష్మీ ఇన్‌ఫ్రా



జన్మదిన శుభాకాంక్షలు
తండ్రికి తగ్గ తనయుడుగా...
చిన్న వయసులోనే తన అభిమానులను, మిత్రులను కష్టాలలో ఆదుకుంటూ...
వారి సమస్యలను పరిష్కరిస్తూ... అనునిత్యం తిరుపతి నియోజకవర్గ ప్రజలకోసం...
అందరికీ అందుబాటులో ఉంటూ.. అందరి కష్టాలు తెలుసుకుంటూ...
అందరి అభిమానాన్ని చూరగొంటున్న మా యువ నాయకులు శ్రీ భూమన అభినయ్ రెడ్డి గారికి
జన్మదిన శుభాకాంక్షలతో... రాజకీయాలలో తండ్రికి తగ్గ తనయుడుగా ఎదగాలని, ఉన్నత శిఖరాలను
అధిరోహించాలని కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరస్వామి ఆశీస్సులు
ఎల్లవేళలా వుండాలని కోరుతూ...
ఎం.జనార్ధన్ రెడ్డి, M.Tech
క్లాస్ - I కాంట్రాక్టర్,
తిరుపతి
వి. వెంకటముని రెడ్డి
వి.జి.ఆర్. కాంప్లెక్స్,
మాజీ కౌన్సిలర్,
క్లాస్ - I కాంట్రాక్టర్,తిరుపతి
బి.ఈశ్వర్
క్లాస్ - I కాంట్రాక్టర్
తిరుపతి
వి.రమేష్ రెడ్డి
క్లాస్ - I
కాంట్రాక్టర్, తిరుపతి
బస్వా బాలసుబ్రహ్మణ్యం
B.Tech
క్లాస్ - I కాంట్రాక్టర్, తిరుపతి
బి. బయ్యారెడ్డి
రియల్ ఎస్టేట్
క్లాస్ - I కాంట్రాక్టర్, తిరుపతి
కె.లీలాచంద్రారెడ్డి
క్లాస్ - I కాంట్రాక్టర్,
తిరుపతి
వై.రమేష్ నాయుడు
క్లాస్ - I కాంట్రాక్టర్,
తిరుపతి


జన్మదిన శుభాకాంక్షలు
LEADER
శ్రీ కేతం జయచంద్రారెడ్డి (రామూరావు) గారు
తిరుపతి కో- ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్
Happy Birthday
శ్రీ భూమన అభినయ్ రెడ్డి గారు
డిప్యూటీ మేయర్, తిరుపతి కార్పొరేషన్
నవయువతకు మార్గనిర్దేశకులు యువకిరణం,
నిరంతరం సమాజసేవే తన లక్ష్యంగా అహర్నిశలు శ్రమిస్తున్న
ప్రజా సేవకులు యువజన సంక్షేమ రథసారధి, భవిష్యత్
యువతరాల ఆశాకిరణం అయిన మా ప్రియతమ యువనాయకులు
గౌ॥ శ్రీ భూమన అభినయ్ రెడ్డి గారికి
మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ.....
కేతం జానకి
6వ డివిజన్ కార్పొరేటర్
పి. అమర్నాథ రెడ్డి
5వ డివిజన్ కార్పొరేటర్
మునిరామిరెడ్డి
8వ డివిజన్ కార్పొరేటర్
ఆదం సుధాకర్ రెడ్డి
మాజీ సర్పంచ్
చిముటూ రమేష్
7వ డివిజన్ అధ్యక్షులు
బి.రవిచంద్రారెడ్డి
వాటర్ ప్లాంట్,
సుభాష్ నగర్, తిరుపతి


జన్మదిన శుభాకాంక్షలు
KETHAM
శ్రీ భూమన అభినయ్ రెడ్డి గారు
డిప్యూటీ మైయర్, తిరుపతి కార్పొరేషన్, తిరుపతి
జగనన్న చూపిన బాటలో నడుస్తూ... తండ్రి కరుణాకర్ రెడ్డి ని మరిపించేలా...
పేదల సమస్యలను పరిష్కరిస్తూ... జనహితం కోసం అహర్నిశలు కృషి చేస్తూ...
కార్యకర్తలను ప్రేమగా పలకరిస్తూ... నిత్యం ప్రజలతో మమేకమవుతూ...
ప్రజల సేవకే తొలి ప్రాధాన్యమిస్తూ... ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటూ...
చంద్రగిరి భవితకు భావి నిర్దేశకుడిగా అడుగులు వేస్తున్న...
యువనేత శ్రీ భూమన అభినయ్ రెడ్డి గారికి
పుట్టినరోజు శుభాకాంక్షలు
కేతం జయచంద్రారెడ్డి
తిరుపతి కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్


LEADER
మా ప్రియతమ యువనాయకులు
గౌ॥ శ్రీ భూమన అభినయ్ రెడ్డి గారికి
మా హృదయపూర్వక
జన్మదిన శుభాకాంక్షలు
వెంకటముని
వైఎస్సార్‌సీపీ నాయకులు
డి.క్రిష్ణారెడ్డి (బుజ్జి)
వైఎస్సార్‌సీపీ నాయకులు
ధనశేఖర్
గంగమ్మ గుడి డైరెక్టర్
దొడ్డారెడ్డి మురళి రెడ్డి
11వ వార్డు అధ్యక్షులు,
జగనన్న సచివాలయ ఈస్ట్ డివిజన్
అధ్యక్షులు,


జన్మదిన శుభాకాంక్షలు
మా ప్రియతమ నేత
యువనాయకులు
శ్రీ భూమన
అభినయ్ రెడ్డి గారికి
మా హృదయపూర్వక
జన్మదిన శుభాకాంక్షలు
LEADER
మార్కెట్ వంశీ
వైఎస్సార్‌సీపీ నాయకులు
దొడ్డారెడ్డి మురళి రెడ్డి
11వ వార్డు అధ్యక్షులు,
జగనన్న సచివాలయ ఈస్ట్ డివిజన్ అధ్యక్షులు,

రైలులో సీటు విషయంపై వివాదం

పాకాల : రైలులో సీటు విషయమై ప్రయాణికుల మధ్య గొడవ జరిగి ఘర్షణ పడిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గాయపడిన వారు పూతలపట్టు మండలం పి.కొత్తకోటలోని ఆస్పత్రిలో చికిత్స పొందినట్టు సమాచారం. పాకాలకు చెందిన కొంతమంది ప్రయాణికులు శుక్రవారం రాత్రి తిరుపతిలో తిరుపతి–కాట్పాడి రైలు ఎక్కారు. అదే సమయంలో మైసూరుకు చెందిన ప్రయాణికులు ముగ్గురు అదే బోగీలో ఎక్కారు. సీటు విషయమై ఇరువర్గాల వారికి వివాదం తలెత్తింది. పాకాలకు చెందిన వారు తమ స్నేహితులు, బంధువులకు సమాచారం అందించారు. రైలు పాకాల రైల్వే స్టేషన్‌కు రాగానే మైసూరుకు చెందిన ప్రయాణికులపై దాడి చేశారు. దీంతో ముగ్గురు గాయపడ్డారు. వారు పి.కొత్తకోట ఆస్పత్రిలో చికిత్స పొందిన వారి స్వస్థలానికి వెళ్లిపోయినట్టు సమాచారం. దీనిపై పోలీసులకు ఫిర్యాదు అందలేదు.










కేంద్ర ప్రభుత్వంపై బీసీ సమర శంఖం


మాట్లాడుతున్న కేసన శంకరరావు

తిరుపతి కల్చరల్: బీసీ ఓట్లతో అధికారం చేపట్టి ఏళ్లు గడుస్తున్నా బీసీల సమస్యలపై నిర్లక్ష్య వైఖరి చూపుతున్న కేంద్ర ప్రభుత్వంపై బీసీ సమర శంఖం పూరిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు తెలిపారు. తిరుపతి నగరంలో ఆగస్టు 7వ తేదీన నిర్వహించనున్న జాతీయ ఓబీసీ మహాసభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఆయన శనివారం తిరుపతిలోని ఓ ప్రైవేటు హోటల్‌లో వివిధ బీసీ సంఘాల నేతలతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ బీసీలకు రాజ్యాధికారం కల్పిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి తర్వాత ఆయా పార్టీలు బీసీలను పట్టించుకోవడం లేదన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బీసీలపై కపట ప్రేమ వలకబోస్తూ దగా చేస్తోందని విమర్శించారు. మండల్ కమిషన్ నివేదికను పూర్తిగా అమలు చేయకపోగా చట్టసభల్లో బీసీల రిజర్వేషన్ల విషయంలో నిర్లక్ష్య వైఖరి చూపుతోందన్నారు. కులగణన చేపట్టాలని ఏళ్ల తరబడి కోరుతున్నా పట్టించుకోకపోవడం దారుణమన్నారు. బీసీ వర్గానికి చెందిన ప్రధాని మోదీ పాలనతో బీసీల సమస్యలు పరిష్కారం కాకపోవడం విడ్డూరమన్నారు. సమస్యల పరిష్కారం చూపకుండా బీసీ సామాజిక వర్గాన్ని ఇరకాటంలో పెట్టి, వారి అభివృద్ధికి తిలోదకాలు ఇస్తోందని పేర్కొన్నారు. బీసీల సమస్యల పరిష్కారం కోసం కలిసి వచ్చే పార్టీలను కలుపుకుని ఉద్యమం చేపట్టామన్నారు. దానికి రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్ష పార్టీలతో పాటు 26 పార్టీలు మద్దతు ఇచ్చాయని తెలిపారు. ఈ క్రమంలో బీసీల పట్ల కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా తిరుపతిలో జాతీయ ఓబీసీ మహాసభ చేపడుతున్నట్లు తెలిపారు. ఇందులో పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, జాతీయ బీసీ నాయకులు పాల్గొననున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షుడు కుమ్మర క్రాంతికుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు, రఘుపతి, జగదీష్, వెంకటేశ్వర్లు, రాయలసీమ జిల్లా అధ్యక్షులు, బీసీ సంఘ నేతలు పాల్గొన్నారు.





చీటింగ్ కేసులో ఇద్దరి అరెస్ట్


నిందితుల అరెస్టు చూపుతున్న ఎస్ఐ నాగేంద్రబాబు

తిరుపతి క్రైం: రూ.లక్షకు రెండు లక్షలు ఇస్తామని చెప్పి బురిడీ కొట్టించిన ఇద్దరిని ఈస్ట్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈస్ట్ ఎస్ఐ నాగేంద్రబాబు కథనం మేరకు.. కోయంబత్తూరుకు చెందిన వెంకటేష్ శ్రీనివాసన్, శ్రీనివాసపురానికి చెందిన బాలయ్య మరో ఇద్దరితో కలిసి బైరాగిపట్టెడలో శ్రీ లక్ష్మీనారాయణ పిన్ కార్పొరేషన్ పేరుతో కంపెనీని ఏర్పాటు చేశారు. లక్ష పెట్టుబడి పెడితే రెండు లక్షలు ఇస్తామని స్థానికులను నమ్మించారు. దీంతో 20 మంది సుమారు రూ.కోటి వరకు పెట్టుబడి పెట్టారు. దుండగులు నగదుతో ఉడాయించడంతో బైరాగిపట్టెడకు చెందిన పుష్పలత అనే మహిళ ఫిర్యాదు మేరకు పోలీసులు గత నెలలో కేసు నమోదు చేశారు. శనివారం ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్టు ఎస్ఐ నాగేంద్రబాబు తెలిపారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నారని పేర్కొన్నారు.

సంజనకు ఘన సన్మానం


స్టార్ మిస్ సంజనను సన్మానిస్తున్న చెవిరెడ్డి లక్ష్మి, ప్రజాప్రతినిధులు

చంద్రగిరి: ఇటీవల జైపూర్‌లో జరిగిన స్టార్ మిస్ టీన్ గ్లోబ్ ఇండియా–2023 పోటీలలో మిస్ ఇండియా కిరీటం కైవశం చేసుకొన్న చంద్రగిరికి చెందిన సంజనకు శనివారం చంద్రగిరిలో పౌరసన్మానం జరిగింది. ఈ సందర్భంగా చంద్రగిరి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మి ఆమెను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంజన దేశ స్థాయిలో చంద్రగిరికి పేరు ప్రతిష్టలు తీసుకురావడం హర్షించదగ్గ విషయమన్నారు. నేటి యువత ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. చంద్రగిరిలో మాజీ ఎంపీటీసీ సభ్యులు అల్లతూరు మోహన్ మనుమరాలు సంజన చిన్నప్పటి నుంచి మోడలింగ్ పై ఆసక్తి కనబరచడంతో చంద్రగిరి ప్రజలు ఆమెను ఘనంగా సత్కరించారు. అంతర్జాతీయ పోటీల్లో సంజన గెలుపొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హేమేంద్రకుమార్‌రెడ్డి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ మస్తాన్, ఎంపీటీసీలు మాధవరెడ్డి, బుల్లెట్ చంద్రమౌళిరెడ్డి, సుజాత, నజరత్, డివిజన్ పార్టీ అధ్యక్షులు నాగరాజు, కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు సీఎం కేశువులు, చేగుప్రశాంత్ గుప్త పాల్గొన్నారు.



చెంగాళమ్మకు విశేష పూజలు



బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని నీర్పాకోట గ్రామంలోని శ్రీచెంగాళమ్మ అమ్మవారి జాతర బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం విశేష పూజలు నిర్వహించారు. ఆలయ ఆవరణలో వేసిన అమ్మవారి ముగ్గు ఆకట్టుకుంది. ఉదయం అమ్మవారి మూలమూర్తికి అభిషేక పూజల అనంతరం సుందరంగా అలంకరించారు. నవగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఆవరణలో గంగమ్మ, మైల ముగ్గు తీర్పు, కలిశ ఉత్సవం, శేష పాన్పు, కలిశ గ్రామోత్సవం, పోతురాజు ముగ్గులను వేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆదివారం ఉదయం అంబళ్లు, శ్రీచెంగాళమ్మ దేవత ముగ్గు, పొంగళ్లు జరుగుతాయి. సోమవారం ఉదయం అమ్మవారి ఊరేగింపు, ఎదురు పొంగళ్లు కార్యక్రమాలు ఉంటాయని, భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు కోరారు.

ముగిసిన శిక్షణా శిబిరం


శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులతో అధికారులు

తిరుపతి సిటీ: పద్మావతి మహిళా వర్సిటీలో ఫైనల్ ఇయర్ చదువుతున్న ఇంజినీరింగ్, ఎంసీఏ విద్యార్థినులకు ప్లేస్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో ఎస్ఆర్‌కే టెక్నాలజీస్ సంస్థ ద్వారా క్యాంపస్ సెలెక్షన్స్‌పై ఏర్పాటు చేసిన శిక్షణ శనివారం ముగిసింది. వైస్ చాన్సలర్ భారతి మాట్లాడుతూ విద్యార్థులు ఆప్టిట్యూడ్, ఇంగ్లీష్ భాష, సాంకేతిక విషయాలపై పట్టు సాధించాలని సూచించారు. కార్పొరేట్ కంపెనీల్లో ఉద్యోగాలు సాధించాలంటే సాఫ్ట్, హార్డ్ స్కిల్స్ అందిపుచ్చుకోవాలన్నారు. రిజిస్ట్రార్ రజని మాట్లాడుతూ పరిశ్రమలకు అనుగుణంగా నిపుణులతో శిక్షణ ఇప్పిస్తున్నట్టు తెలిపారు. ఆప్టిట్యూడ్, వెర్బల్ ఎబిలిటీ, రీజనింగ్, పైథాన్ ప్రోగ్రామింగ్, కోడింగ్ వంటి అంశాల్లో 25 రోజుల పాటు సమగ్ర శిక్షణ ఇచ్చినట్టు పేర్కొన్నారు.



తిరువణ్ణామలైకి ప్రత్యేక బస్సులు

తిరుపతి అర్బన్: తమిళనాడులోని తిరువణ్ణామలైకు తిరుపతి జిల్లా నుంచి 150 బస్సులకు పైగా ఏర్పాటు చేశారు. జిల్లాలోని పలు డిపోల నుంచి ఏసీ బస్సులు సైతం అందుబాటులోకి తీసుకొచ్చారు. సోమ, మంగళవారాల్లో పౌర్ణమి సందర్భంగా అదనపు సర్వీసులను ఏర్పాటు చేశారు. ఇందులో రిజర్వేషన్ సౌకర్యం కూడా ఉందని, భక్తులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రజారవాణాధికారి జితేంద్రనాథ్‌రెడ్డి సూచించారు.

శ్రీవారి దర్శనానికి 12 గంటలు

తిరుమల: తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. క్యూకాంప్లెక్స్‌లో 10 కంపార్ట్‌మెంట్లు నిండాయి. శుక్రవారం అర్ధరాత్రి వరకు 69,378 మంది స్వామివారిని దర్శించుకోగా.. 28,371 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. స్వామివారికి కానుకల రూపంలో హుండీలో రూ. 3.76 కోట్లు సమర్పించారు. టైంస్లాట్ టిక్కెట్లు కలిగిన భక్తులకు సకాలంలోనే దర్శనమవుతుండగా.. దర్శన టిక్కెట్లు లేని భక్తులకు 12 గంటల్లో దర్శనం లభిస్తోంది. ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లు కలిగిన భక్తులకు 2 గంటల్లో దర్శనం లభిస్తోంది.

ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

పాకాల : ప్రమాదంలో గాయపడిన వ్యక్తి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు.. కూనపల్లికి చెందిన మునీంద్ర(52) గానుగపెంటకు వెళుతుండగా టాటా ఏస్ వాహనం ఢీకొంది. గాయపడిన అతన్ని స్థానికులు 108లో తిరుపతి రుయాకు తరలించారు. అక్కడ అతను శనివారం మృతిచెందాడు. పాకాల పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



క్లుప్తంగా

దేవరకొండపై ప్రత్యేక పూజలు



విశేషాలంకరణలో వెంకటేశ్వర స్వామి

భాకరాపేట : చిన్నగొట్టిగల్లు మండలం దేవరకొండపై వెలసిన వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు చేశారు. స్వామిని విశేషంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. అనంతరం కల్యాణ మండపంలో స్వామి, అమ్మవార్లకు కల్యాణం చేశారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

గడప గడపకూ సంక్షేమ ఫలాలు



మోహిత్‌రెడ్డిని సత్కరిస్తున్న మల్లారపు మహేంద్ర, యూత్ మండల అధ్యక్షుడు గోపి

తిరుపతి రూరల్: దేశంలో ఎక్కడా లేని విధంగా జగనన్న నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని వైఎస్సార్‌సీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి తెలిపారు. తిరుపతి రూరల్ మండలం పుదిపట్ల పంచాయతీ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడిగా నియమితులైన మల్లారపు మహేంద్ర శనివారం తుమ్మలగుంటలో మోహిత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. తనను పంచాయతీ అధ్యక్షుడిగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ జగనన్న అందిస్తున్న సంక్షేమ ఫలాలను ప్రతి గడపకూ అందించేందుకు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ తిరుపతి రూరల్ మండల యూత్ అధ్యక్షుడు పందేటి గోపి, సుబ్రమణ్యం నాయుడు, హరీష్, తేజ పాల్గొన్నారు.

నేడు శిల్పారామంలో ఫేమస్ గ్యాంగ్ ట్రైలర్ విడుదల



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దర్శకుడు ఎం.మధుకుమార్, నటులు

తిరుపతి కల్చరల్: ఎంఎంకే బ్యానర్‌పై తిరుపతి నటీ నటులతో నిర్మించిన ఫేమస్ గ్యాంగ్ వెబ్ సిరీస్ ట్రైలర్‌ను ఆదివారం సాయంత్రం తిరుచానూరులోని శిల్పారామంలో విడుదల చేస్తున్నట్లు దర్శకుడు ఎం.మధుకుమార్ తెలిపారు. ఆయన శనివారం ప్రెస్‌క్లబ్‌లో ఫేమస్ గ్యాంగ్ వెబ్ సిరీస్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఎన్ని కష్టాలు ఎదురైనా తమ లక్ష్యాలను ఎలా సాధించాలో తెలియజెప్పే కథాంశంతో వెబ్ సిరీస్‌ను 8 భాగాలుగా రూపొందించినట్టు తెలిపారు. సమావేశంలో నిర్మాత శరణ్య, శ్రీచైతన్య, సంగీత దర్శకుడు లియో సూర్య, నటులు శ్రీరాములు, వేలాయుధం పాల్గొన్నారు.

ఘనంగా బీటీఏ ఆవిర్భావ దినోత్సవం



వేడుకల్లో పాల్గొన్న బీటీఏ నాయకులు

పాకాల : స్థానిక ఎస్‌వీఎస్ పాఠశాలలో శనివారం బీటీఏ 23వ దినోత్సవాన్ని ఆ సంఘం జిల్లా అ ధ్యక్షుడు రామచంద్రయ్య అధ్యక్షతన ఘనంగా ని ర్వహించారు. బీటీఏ రాష్ట్ర సలహాదారు జి.ఆంజి నేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రామమూ ర్తి మాట్లాడుతూ బహుజన టీచర్స్ అసోసియేషన్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కో సం అ నేక పోరాటాలు చేసిందన్నారు. కృష్ణమూర్తి, రాజేంద్రుడు, బాలకృష్ణ, ఆదికేశవులు, జయబాల, విజయమోహన్, సుబ్బయ్య, గోపాలయ్య, జ్యోతి, వెంకటరత్నం, శివప్రసాద్, పాల్గొన్నారు.

తెలుగు భాషకు అలంకారం పద్యం

తిరుపతి ఎడ్యుకేషన్ : తెలుగు భాషకు పద్యం అలంకారమని రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్‌ఎల్‌టీఏ) జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దొడ్డా ఉమామహేశ్వర్, సిబ్బాల కిరణ్‌కుమార్ తెలిపారు. పదో తరగతి తెలుగు ప్రశ్నాపత్రంలో కంఠస్థ పద్యం, భావం, ప్రతిపదార్థంలో మార్పులు చేస్తూ ప్రభుత్వ పరీక్షల విభాగం తీసుకున్న నిర్ణయం బాధాకరమని పేర్కొన్నారు. ఇప్పటికే ఇంగ్లిష్ వ్యామోహంలో పడి తెలుగును అశ్రద్ధ చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల విడుదల చేసిన తెలుగు ప్రశ్నాపత్రం బ్లూప్రింట్‌లో వీటిని తొలగించారని తెలిపారు. ఇలాగైతే రాబోవు తరం తెలుగు భాషకు దూరమయ్యే పరిస్థితి ఎదురవుతుందని, ఇప్పటికైనా పునరాలోచించి పాఠశాల స్థాయిలో తెలుగు భాషకు ప్రాముఖ్యత ఇస్తూ తెలుగు ప్రశ్నాపత్రాన్ని ఇదివరలా పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని కోరారు. వారు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు.

పార్టీలకతీతంగా సంక్షేమం

- ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి
- చంద్రబాబు పాలనలో ఏఒక్కరికీ మేలు కలుగలేదు
- ప్రతి గడపకూ రూ.8 లక్షల నుంచి రూ.10 లక్షల లబ్ధి
- 19వ డివిజన్‌లో గడప గడపకూ మన ప్రభుత్వం



ప్రజలకు పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే భూమన, మేయర్ శిరీష, డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ

తిరుపతి మంగళం : ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి కులాలు, మతాలు, పార్టీలకతీతంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నారని ఎంఆర్‌పల్లి 19వ డివిజన్‌కు చెందిన టీడీపీ నాయకురాలు లలితమ్మ తెలిపారు. తిరుపతి 19వ డివిజన్ ఎంఆర్‌పల్లిలో శనివారం కార్పొరేటర్ ఆరణి సంధ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, మేయర్ శిరీష, డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే భూమన ప్రతి ఇంటికీ వెళ్లి నాలుగేళ్ల పాలనలో జగనన్న అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. ఆయనకు మహిళలు హారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకురాలు లలితమ్మ మాట్లాడుతూ తాము టీడీపీలో ఉన్నా ఏనాడూ ఇంతగా లబ్ధి పొందలేదని తెలిపారు. అర్హత ఉంటే ఏ పార్టీ వారైనా జగనన్న పథకాలు అందిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో జగనన్నకే మద్దతుగా ఉంటామని పేర్కొన్నారు. ఆమె ఎమ్మెల్యేతో కలిసి గడప గడపకూ వెళ్లి జగనన్న చేసిన మేలును వివరించారు. ఎమ్మెల్యే కరుణాకరరెడ్డి మాట్లాడుతూ వివిధ పథకాల ద్వారా ప్రతి గడపకూ రూ.8 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు లబ్ధి కలిగిందని వివరించారు. పేదలకు ఏనాడూ మేలు చేయని చంద్రబాబు, పవన్‌కల్యాణ్ జగనన్నను విమర్శించడం సిగ్గుచేటన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు చంద్రబాబు, పవన్ కల్యాణ్‌కు ఓటుతో బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో టౌన్ బ్యాంకు డైరెక్టర్లు మబ్బు నాదమునిరెడ్డి, రేమాల బ్రహ్మానందరెడ్డి, మాకం చంద్రయ్య, వెంకటేష్‌రాయల్, తిమ్మారెడ్డి, పడమటి కుమార్, తలారి రాజేంద్ర, కిషోర్, సద్దాబాబు, కైలాస్, రవి, నారాయణ, ఉమాపతి, జయచంద్రారెడ్డి, నాగయ్య, ధనుంజయ, కంకణాల రమేష్ పాల్గొన్నారు.

ఘనంగా మొహరం వేడుకలు



ప్రార్థనలు చేస్తున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, సర్పంచ్ మొక్కల భారతి

తిరుపతి రూరల్: చంద్రగిరి నియోజకవర్గంలో మొహరం వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. తిరుపతి రూరల్ మండలం సీమల్లవరంలో శనివారం సాయంత్రం నిర్వహించిన మొహరం వేడుకల్లో వైఎస్సార్ సీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పాల్గొని ముస్లింలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఆయన ముస్లింలకు వరాల జల్లు కురిపించారు. ముస్లింల విజ్ఞప్తి మేరకు ఓవర్ హెడ్ ట్యాంకు, శ్మశానవాటికకు ఫెన్సింగ్, సీసీ రోడ్డు నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. ఇందుకోసం రూ.26 లక్షలతో అంచనాలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ముస్లింలకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి తనయుడిగా తాను కూడా ముస్లింకు నిరంతరం అందుబాటులో ఉంటూ సహాయ సహకాలు అందిస్తానని పేర్కొన్నారు. దీంతో ముస్లింలు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ మొక్కల భారతి, వైఎస్సార్ సేవాదళ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మొక్కల తిమ్మారెడ్డి పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ నూతన కమిటీ ఎంపిక



జగన్మాత వృద్ధాశ్రమానికి సరుకులు అందజేస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు

తిరుపతి కల్చరల్: తిరుపతి లయన్స్ క్లబ్ నూతన కమిటీని ఎంపిక చేశారు. నగరంలోని ప్రైవేటు హోటల్లో శనివారం లయన్స్ క్లబ్ సమావేశం నిర్వహించారు. ఇందులో ముఖ్య అతిథిగా లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ 317 మాజీ గవర్నర్ డాక్టర్ టీవీఎస్ఆర్‌కేవీ.ప్రసాద్ పాల్గొన్నారు. నూతన కమిటీని ఎంపిక చేసి ప్రమాణ స్వీకారం చేయించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా బి.మునికృష్ణ నాయుడు, కార్యదర్శిగా ముబారక్ బాషా, కోశాధికారిగా వినోద్ వెంకటాచలం, ఉపాధ్యక్షులుగా నాగరాజ నాయుడు, ప్రదీప్‌కుమార్, చైతన్య తేజ అదనపు కార్యదర్శిగా కేఎస్.ప్రసాద్, మెంబర్‌షిప్ కమిటీ చైర్మన్‌గా డాక్టర్ కే.రాజేంద్రప్రసాద్, సర్వీస్ చైర్‌పర్సన్‌గా సుబ్రమణ్యం, మార్కెటింగ్ కమిటీ చైర్‌పర్సన్‌గా జి.సురేష్, క్లబ్ అడ్మినిస్ట్రేటర్‌గా చిత్రమోహన్, 15 మంది డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు. అధ్యక్షుడు మునికృష్ణ నాయుడు మాట్లాడుతూ తిరుపతి నగరంతో పాటు పరిసర ప్రాంతాల్లో సామాజిక సేవలను మరింత విస్తరిస్తామన్నారు. అనంతరం జగన్మాత వృద్ధాశ్రమానికి నిత్యావసర సరుకులు వితరణ చేశారు. లయన్స్ క్లబ్ ఆఫ్ తిరుపతి స్మార్ట్ సిటీ అధ్యక్షుడు సోమయ్య, తిరుపతి సెవెన్ హిల్స్ అధ్యక్షుడు ఆర్కాట్ కృష్ణప్రసాద్, పీలేరు క్లబ్ అధ్యక్షుడు సురేంద్రనాథ్‌రెడ్డి, మోహన్ సుందరం, చంద్రన్, నిర్మల, సులోచన, సురేష్‌బాబు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలు



మాట్లాడుతున్న ఎం.సునీల్ చక్రవర్తి

తిరుపతి కల్చరల్: రవాణా శాఖలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని రాష్ట్ర రవాణా శాఖ సభ్యుడు ఎం.సునీల్ చక్రవర్తి తెలిపారు. ఆయన శనివారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. వైఎస్సార్ సీపీలో కష్టపడిన వారికి గుర్తింపు లభిస్తుందనడానికి తానే నిదర్శనమన్నారు. పార్టీలో తన సేవలను గుర్తించి ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర రవాణా శాఖ సభ్యుడిగా నియమించడంపై కృతజ్ఞతలు తెలిపారు. తనకు ఈ పదవి రావడానికి కృషి చేసిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డికి రుణపడి ఉంటానన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయం సాధించేందుకు కృషి చేస్తానని తెలిపారు. సమావేశంలో టౌన్ బ్యాంక్ డైరెక్టర్లు అనీల్ రాయల్, వెంకటేష్, దూది శివ, వేశాలమ్మ ఆలయం మాజీ చైర్మన్ అశోక్ పాల్గొన్నారు.

మణిపూర్ ఘటన మాయని మచ్చ



మాట్లాడుతున్న సీనియర్ పాత్రికేయుడు రాఘవశర్మ

తిరుపతి కల్చరల్: మణిపూర్ ఘటన మాయని మచ్చ అని, ఇది భారతీయ నాగరికతకు సిగ్గుచేటని పలువురు కవులు ధ్వజమెత్తారు. మణిపూర్ బాధిత ప్రజలకు సంఘీభావం తెలుపుతూ అభ్యుదయ రచయితల సంఘం తిరుపతి జిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం బైరాగిపట్టెడలోని ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో కవి సమ్మేళనం నిర్వహించారు. సీనియర్ పాత్రికేయుడు రాఘవశర్మ మాట్లాడుతూ మణిపూర్‌లో వివిధ తెగలకు రెండిన ప్రజల మధ్య గల వైరుధ్యాలకు పాలకులు మతం రంగు పులమడం వల్లే హింస చెలరేగిందన్నారు. అరసం రాష్ట్ర నేత సాకం నాగరాజు మాట్లాడుతూ మణిపూర్‌లో శాంతి భద్రతలను కాపాడడం అత్యవసరమన్నారు. ఈ సందర్భంగా మణిపూర్ అమానుషనీయ ఘటనపై పలువురు కవులు, రచయితలు కవితలు వినిపించారు. కార్యక్రమంలో సురేంద్ర రొడ్డ, పల్లిపట్టు నాగరాజు, నాగార్జున, పేరూరు బాలసుబ్రమణ్యం, గొడుగు చింత గోవిందయ్య, రాజేంద్ర, శాంబోలు హరి, కడివేటి మునిరత్నం, మన్నవ గంగాధర ప్రసాద్, అరసం అధ్యక్షుడు యువశ్రీ మురళి, కార్యదర్శి నెమిలేటి కిట్టన్న పాల్గొన్నారు.

ఎన్‌సీసీ విద్యార్థులకు చట్టాలపై అవగాహన



రైల్వే టోల్ ఫ్రీ నంబర్ 139 పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సీఐ

తిరుపతి అర్బన్: విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తిరుపతి రైల్వే సీఐ మధుసూదన్ తెలిపారు. తిరుపతిలోని రైల్వే క్యాంపు కార్యాలయంలో శనివారం ఎన్‌సీసీ విద్యార్థులకు చట్టాలు, ప్రభుత్వ భద్రత అంశాలపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థీ ఆటలపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. తద్వారా మానసిక వికాసంతోపాటు శారీరక దృఢత్వం కలుగుతుందని వివరించారు. రైలు ప్రయాణ సమయంలో సమస్యలు తలెత్తినప్పుడు సహాయం కోసం రెల్వే టోల్ ఫ్రీ నంబర్లు 139, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, సఖి 181 గురించి వివరించారు. పోలీసులు శైలజ, భవాని, దుర్గాదేవి తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు



తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, ఇస్రో శాస్త్రవేత్తలు

తిరుమల: శ్రీవారిని శనివారం ఎమ్మెల్యేలు అన్నా రాంబాబు, వాసు బాబు, ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను, సినీ నటుడు కిచ్చా సుదీప్, తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, ఇస్రోశాస్త్రవేత్తలు దర్శించుకున్నారు. వారికి ఆలయ అధికారులు ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో పండితులు వేద ఆశీర్వచనం అందించగా అధికారులు లడ్డు, ప్రసాదాలతో సత్కరించారు.

టీడీపీ హయాంలో శిలాఫలకాలకే అభివృద్ధి పరిమితం

- అభివృద్ధిని చూసి ఓర్వలేకే విమర్శలు
- మాస్టర్ ప్లాన్ రోడ్లతో తిరుపతి అభివృద్ధి పరుగులు



మాట్లాడుతున్న కో ఆప్షన్ సభ్యుడు ఇమామ్ సాహెబ్

తిరుపతి కల్చరల్: టీడీపీ హయాంలో శిలాఫలకాలకే అభివృద్ధి పరిమితమైందని వైఎస్సార్ సీపీ కో ఆప్షన్ సభ్యుడు ఇమామ్, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ ఇమ్రాన్, నాయకుడు పసుపులేటి సురేష్ ధ్వజమెత్తారు. వారు శనివారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. తిరుపతి నగర అభివృద్ధికి డెప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి చేపడుతున్న మాస్టర్ ప్లాన్ రోడ్లపై ప్రతిపక్ష పార్టీల నాయకులు చేసిన విమర్శలపై మండిపడ్డారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా ఆధ్యాత్మిక నగరం తిరుపతిని అభివృద్ధి చేయడానికి శ్రమిస్తున్న యువనేత భూమన అభినయరెడ్డి అని కొనియాడారు. అందుబాటులోకి వచ్చిన మాస్టర్ ప్లాన్ రోడ్లతో నగరంలో ట్రాఫిక్ కష్టాలు తప్పాయని తెలిపారు. అలాగే ఫ్రీ లెఫ్ట్‌ల ఏర్పాటుతో వాహనదారులకు ఇబ్బందులు తీరాయన్నారు. ప్రజలకు సౌకర్యంగా ఉండేలా ఎస్వీయూ పరిధిలో బృహత్తరమైన ప్లాన్‌తో మాస్టర్ ప్లాన్ రోడ్ల నిర్మాణానికి భూమన అభినయ్‌రెడ్డి ప్రయత్నాలు చేస్తున్నారని, దీన్ని రాజకీయం చేస్తూ విద్యార్థులు, ప్రజలను రెచ్చగొట్టడం తగదన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా ఉన్న సుగుణమ్మ ఏనాడూ ప్రజల కోసం పని చేయలేదన్నారు. పదవుల కోసం పాకులాడే రాజకీయ నిరుద్యోగులైన ప్రతి పక్ష నేతల మాటలు ప్రజలు నమ్మే స్థితిలో లేరని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారని వెల్లడించారు. సమావేశంలో దినేష్ రాయల్, కార్పొరేటర్ నరేంద్ర, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా సమాఖ్య నగర కమిటీ ఎంపిక

తిరుపతి కల్చరల్: ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య తిరుపతి నగర నూతన కమిటీని ఎంపిక చేసినట్లు సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి బి.నదియా తెలిపారు. అధ్యక్షురాలిగా చిన్నం రత్నమ్మ, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వి.హరిత, ఉపాధ్యక్షులుగా డి.అలివేలు, ఆర్.ప్రియా, ప్రధాన కార్యదర్శిగా ఎస్.మంజుల, సహాయ కార్యదర్శులుగా బి.అఖిల, పి.లక్ష్మీ, కోశాధికారిగా బి.విజయ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

రుయాలో మతిస్థిమితం లేని వ్యక్తి హల్‌చల్



మతిస్థితం లేని వ్యక్తిని అదుపులోకి తీసుకున్న రుయా సెక్యూరిటీ సిబ్బంది

తిరుపతి తుడా: తిరుపతి రుయా ఆస్పత్రిలో శనివారం తెల్లవారుజామున మతిస్థిమితం లేని వ్యక్తి హల్‌చల్ చేశాడు. మహాప్రస్థానం వాహనాలపై రాళ్లు రువ్వడంతో అద్దం పగిలిపోయింది. విధుల్లో ఉన్న సెక్యూరిటీ సిబ్బంది అతన్ని పట్టుకునేందుకు ప్రయత్నించగా పరుగులు తీశాడు. అనంతరం అతన్ని పోలీసులకు అప్పగించారు.

ఒలింపిక్ అసోసియేషన్ చైర్మన్ శాంతారెడ్డికి స్వాగతం



శాంతారెడ్డి స్వాగతం పలుకుతున్న ఒలింపిక్ అసోసియేషన్ ప్రతినిధులు

తిరుపతి కల్చరల్: అమెరికా పర్యటన ముగించుకుని తిరుపతికి చేరుకున్న తిరుపతి జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ చైర్మన్ శాంతారెడ్డికి శనివారం ఆ అసోసియేషన్ అధ్యక్షుడు ఎలమంచిలి ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి శ్రీధర్ ఘనంగా స్వాగతం పలికారు. సాయికుమార్, విజయకుమార్ పాల్గొన్నారు.

ఇద్దరు దొంగల అరెస్టు



నిందితుల అరెస్టు చూపుతున్న క్రైమ్ పోలీసులు

తిరుపతి క్రైం: జిల్లాలో రాత్రిపూట దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు అన్నదమ్ములను క్రైమ్ పోలీసులు శనివారం వకులా మాత ఆలయ సమీపంలో అరెస్ట్ చేసినట్లు డీఎస్పీ రవికుమార్ తెలిపారు. ఆయన కథనం.. తిరుపతి గోపాల్‌రాజు కాలనీకి చెందిన ఏ.పెంచలయ్య(29), నవీన్(23) అన్నదమ్ములు. వెంకటగిరి మండలం, బాలయ్యపల్లిలో నివాసం ఉండి చదువుకొని బతుకుదెరువు కోసం తిరుపతికి వచ్చారు. ఆపై ఆటోనడుపుతూ జీవనం సాగిస్తున్నారు. వ్యసనాలకు అలవాటు పడి రాత్రి సమయంలో దొంగతనాలకు పాల్పడేవారు. జిల్లాలోని ఎమ్మార్‌పల్లి పోలీస్ స్టేషన్, తిరుపతి, వెంకటగిరి, ఈస్ట్ పోలీస్ స్టేషన్, గూడూరు, అలిపిరి పోలీస్ స్టేషన్ పరిధిలో వీరిపై కేసులు ఉన్నాయి. తమదైన శైలిలో విచారించి వారి నుంచి రూ.12,50,000 విలువచేసే 225 గ్రాముల బంగారు, అరకేజీ వెండిని స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ తెలిపారు. వీరిపై పీడీ యాక్ట్ కూడా నమోదు చేస్తామని తెలిపారు.

చెవిరెడ్డితో ఆరోగ్య చంద్రగిరి



రామానుజపల్లిలో వైద్య పరీక్షలు చేయించుకుంటున్న వైస్ ఎంపీపీ మాధవరెడ్డి, ప్రజాప్రతినిధులు

తిరుపతి రూరల్: ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు చేయించడంతోపాటు మందులు అందిస్తూ నియోజకవర్గాన్ని ఆరోగ్య చంద్రగిరిగా తీర్చిదిద్దుతున్నారని తిరుపతి రూరల్ వైస్ ఎంపీపీ విడుదల మాధవరెడ్డి కొనియాడారు. తిరుపతి రూరల్ మండలం రామానుజపల్లె పంచాయతీలో శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. నిపుణులైన వైద్య సిబ్బంది ఇంటి ఇంటికీ వెళ్లి పరీక్షలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ లీలారాణి, ఉప సర్పంచ్ శేఖర్, వైఎస్సార్‌సీపీ పంచాయతీ అధ్యక్షుడు మునిరెడ్డి, మోహనరెడ్డి, భూపాల్ పాల్గొన్నారు.

వైఎస్ఆర్టీయూసీ బలోపేతానికి సహకారం



ఎమ్మెల్యే వరప్రసాద్‌తో వైఎస్సార్‌టీయూసీ నాయకులు రాజారెడ్డి, ఉపేంద్రరెడ్డి

తిరుపతి రూరల్: వైఎస్సార్‌సీపీ అనుబంధ కార్మిక విభాగం వైఎస్ఆర్టీయూసీని జిల్లాలో మరింత బలోపేతం చేసేందుకు సహకరిస్తానని గూడూరు ఎమ్మెల్యే వెలగపల్లె వరప్రసాద్ తెలిపారు. గూడూరులోని ఎమ్మెల్యే కార్యాలయంలో శనివారం ట్రేడ్ యూనియన్ కమిటీల ఏర్పాటుపై వైఎస్ఆర్‌టీయూసీ జోనల్ ఇన్‌చార్జ్ రాజారెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఉపేంద్రరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కుమార్‌పాల్, రాష్ట్ర నాయకులు రాజేష్‌కుమార్, షేక్ మస్తాన్ ఎమ్మెల్యే వరప్రసాద్ తో సమావేశమయ్యారు. ఎమ్మెల్యే వరప్రసాద్ మాట్లాడుతూ ప్రతి రాజకీయ పార్టీకి ట్రేడ్ యూనియన్ చాలా ముఖ్యమన్నారు. కార్మికులు చైతన్య వంతులైతే రాజకీయాలను శాసిస్తారని పేర్కొన్నారు. సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులకు తాను అండగా ఉంటానన్నారు. వైఎస్సార్ టీయూసీ జోనల్ ఇన్‌చార్జి రాజారెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఉపేంద్రరెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే నవరత్నాలు పథకాల అమలులో భాగంగా గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి ఒకేసారి 1.50 లక్షల మందికి పర్మినెంట్ ఉద్యోగాలు, 5 లక్షలు మందికి వలంటీర్ ఉద్యోగం ఇవ్వడం జగనన్న పరిపాలనా దక్షతకు నిదర్శనమన్నారు.

జగనన్న పాలనలోనే ముస్లింలకు సముచిత స్థానం



మహ్మద్‌కాసీమ్, రజాక్ సత్కరిస్తున్న లక్ష్మీనారాయణ, అశోక్‌రెడ్డి

తిరుపతి మంగళం : ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలోనే ముస్లింలు, మైనారిటీలకు సముచిత స్థానం లభించినట్టు సప్తగిరినగర్, రణధీర్‌పురం పంచాయతీల వైఎస్సార్ సీపీ అధ్యక్షులు మహ్మద్‌కాసీమ్, షేక్ రజాక్ తెలిపారు. వారు శనివారం పంచాయతీలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ ముస్లింలకు ఉన్నత పదవులు కల్పించిన ఎమ్మెల్యే చెవిరెడ్డి కుటుంబానికి జీవితాంతం రుణపడి ఉంటామన్నారు. వచ్చే ఎన్నికల్లో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకునేందుకు కృషి చేస్తామని చెప్పారు. వారిని ఆ పంచాయతీల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, అశోక్‌రెడ్డి, గుండ్రాజు శివశంకర్‌రాజు, ఉపసర్పంచులు మల్లెమొగ్గల ఉమాపతి, బైరెడ్డి రమేష్ తదితరులు ఘనంగా సత్కరించారు.


వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత



ర్యాలీ చేస్తున్న అటవీ అధికారులు, విద్యార్థులు, స్థానికులు

భాకరాపేట : వన్య ప్రాణుల సంరక్షణ అందరి బాధ్యతని నెరబైలు ఫారెస్ట్ సెక్షన్ అధికారి చక్రపాణి తెలిపారు. ప్రపంచ పులుల దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం నెరబైలు ప్రాథమిక పాఠశాల ఆవరణలో పులులు, వన్యప్రాణులు, అడవుల సంరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అటవీ సరిహద్దు గ్రామ ప్రజలు అడవులను సంరక్షించడానికి సహకరిస్తేనే వన్య ప్రాణులు జనారణ్యంలోకి రాకుండా ఉంటాయన్నారు. పులులను కూడా కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం గత వారం పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, క్రీడల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. అంతకుముందు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎఫ్ఎస్‌వో సల్లావుద్దీన్, తోఫిక్‌ఇస్లాం, ఎఫ్‌బీవోలు సంపత్, లక్ష్మీప్రసాద్, సదాశివయ్య, రాజేష్‌కుమార్, ప్రదీప్‌చంద్ర, నిఖిల్, రవి, లోకనాథం, శంకర్ పాల్గొన్నారు.

పాదిరేడు స్థలాలను పరిశీలించిన టీటీడీ ఉద్యోగులు



స్థలాలను పరిశీలిస్తున్న టీటీడీ ఉద్యోగుల సంఘ సభ్యులు

పుత్తూరు రూరల్: వడమాలపేట మండలం పాదిరేడు అరణ్యం గ్రామం వద్ద టీటీడీ కేటాయించిన స్థలాలను శనివారం టీటీడీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వడమాలపేట సర్వే నంబర్ 42లో స్థలాలను టీటీడీ కేటాయించిందని తెలిపారు. ఇక్కడ ఉన్న 130 ఎకరాల భూమిని పూర్తిగా టీటీడీ ఉద్యోగుల కోసం టీటీడీ తీసుకోవాలని కోరారు. గతంలో ఉద్యోగులకు తిరుపతి నడిబొడ్డున 60 అంకణాల వంతున ఇళ్ల స్థలాలను కేటాయించారని తెలిపారు. ప్రస్తుతం తిరుపతికి 30 కిలో మీటర్ల దూరంలోని వడమాలపేట మండలంలోని స్థలాలను సైతం 60 అంకణాల వంతునే కేటాయించాలని డిమాండ్ చేశారు. సీనియారిటీ ప్రకారం స్థలాలను మంజూరు చేయాలన్నారు. కేటాయించిన స్థలాల వద్ద రోడ్లు, డ్రైనేజీలు, నీటి వసతి వంటి అభివృద్ధి పనులను వెంటనే చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు కిరణ్, సభ్యులు శ్రీహరి, రేఖ, సునీల్‌కుమార్, భరత్, మణికంత, ధరణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న అభినయ నాటక, నృత్యోత్సవాలు





నృత్యాభినయం చేస్తున్న కళాకారులు

తిరుపతి కల్చరల్: టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్ సౌజన్యంతో అభినయ ఆర్ట్స్ ఆధ్వర్యంలో మహతి కళాక్షేత్రంలో శనివారం ప్రదర్శించిన పౌరాణిక, సాంఘిక నాటికలు, శాస్త్రీయ, జానపద నృత్య ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కళాకారులు ప్రదర్శించిన శాస్త్రీయ, జానపద నృత్యాభినయాలు నృత్య కళావైభావాన్ని చాటాయి. మధ్యాహ్నం సంస్కార భారతి ఆధ్వర్యంలో విజయవాడకు చెందిన డాక్టర్ రామన్ ఫౌండేషన్ సాయిబాబా నాట్య మండలి కళాకారులు ప్రదర్శించిన మాధవ వర్మ పౌరాణిక పద్యనాటకం అలరించింది. క్రీస్తు శకం 5వ శతాబ్దంలో బెజవాడ రాజధానిగా విష్ణుకుండిన సామ్రాజ్యాన్ని పాలించిన రెండవ మాధవ వర్మ చరిత్రకు ఈ నాటకం దర్పణం పట్టింది. ఏలూరు హేలాపురి కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రదర్శించిన మనసున మనసై సాంఘిక నాటిక ఆలోచనలు రేకెత్తించింది. ప్రయోజకులైన బిడ్డలు తల్లిదండ్రులను పట్టించుకోకుండా విదేశాలకు వెళ్లి వారి గుండెల్లో కుంపటి పెట్టే సంఘటనలను ఆవిష్కరించారు. విజయవాడ హర్ష క్రియేషన్స్ వారు ప్రదర్శించిన స్వర్ణ కమలాలు నాటిక భార్యా భర్తల మధ్య ఈర్ష్య, ద్వేషాలు పెట్రేగితే కలిగే అనర్థాలను కళ్లకు కట్టినట్టు చూపించారు. కళాకారులను అభినయ ఆర్ట్స్ వ్యవస్థాపక కార్యదర్శి బీఎస్.రెడ్డి జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలతో ఘనంగా సత్కరించారు. అభినయ ఆర్ట్స్ జాతీయ నాటక, నృత్య పోటీలు ఆదివారంతో పరిసమాప్తం కానున్నాయి. అదే రోజు రాత్రి నిర్వహించే ముగింపు సమావేశంలో నాటక, నృత్య పోటీల్లో విజేతలకు నగదు బహుమతులతో పాటు హనుమ అవార్డ్స్ ప్రదానం చేయనున్నారు.



మాధవ వర్మ పౌరాణిక పద్యనాటకంలోని సన్నివేశం


HE IS THE LEADER HE IS THE SAVIOUR
He is one and only DOLLARS DIVAKAR
10th Year ANNIVERSARY
DOLLARS
అంటే భద్రత
DIVAKAR
అంటే భరోసా
సేవాతత్పరులు, చంద్రగిరి బిడ్డ
డాలర్స్
దివాకర్ రెడ్డి
Date: 30th July 2023
Time: 10 AM
Venue: Opp. Chandragiri Fort,
Tirupati - Chittoor Highway
Tirupati Dist., Andhra Pradesh
ఆహ్వానం
మా కస్టమర్లు, మిత్రులు, శ్రేయోభిలాషులు
మా 10వ వార్షికోత్సవానికి విచ్చేసి ఆశీర్వదించ ప్రార్థన....